సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
శనివారం । 10 । జూన్ । 2023

ఆర్జిత సేవలకు డిమాండ్

దుర్గమ్మకు శుక్రవారం నిర్వహించిన ఆర్జిత సేవల్లో ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు. ప్రత్యేక క్యూలైన్ ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతించారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏడీసీపీ పి.వెంకటరత్నం తెలిపారు. జూనియర్ బాలబాలికల బాక్సింగ్ పోటీలను శుక్రవారం ఆమె ప్రారంభించారు. -8లో▸

చదరంగం క్రీడాభివృద్ధికి కృషి

విజయవాడ స్పోర్ట్స్: రాష్ట్రంలో చెస్ క్రీడాభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని శాప్ మేనేజింగ్ డైరెక్టర్ కె.హర్షవర్ధన్ పిలుపునిచ్చారు. అక్బర్ పాషా, రాజీవ్ ఎండీతో సమావేశమయ్యారు.

న్యూస్‌రీల్

మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయం

ఇబ్రహీంపట్నం: మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ తెలిపారు. ఫిష్ ఆంధ్రా పథకంలో భాగంగా ఫెర్రీలో కృష్ణానది ఒడ్డున చేపల మార్కెట్ నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ 45 దుకాణాల నిర్మాణంతో గంగపుత్రుల చిరకాల స్వప్నం నెరవేరిందని చెప్పారు. ఏపీ ఫిషరీస్ శాఖ అధ్వర్యంలో 65 శాతం సబ్సిడీ, రుణ సదుపాయం, లబ్ధిదారుని వాటా కలిపి రెండు నెలల్లో దుకాణ సముదాయ నిర్మాణం పూర్తి అవుతుందని పేర్కొన్నారు. నదిలో మత్స్య సంపదపై జీవించే వారికి దుకాణాలు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. సచివాలయాల కన్వీనర్ల కోఆర్డినేటర్ లంకే అంకమోహనరావు, జిల్లా మత్స్యశాఖ డీడీ నాగరాజు, ఏడీ చక్రాణి, ఎంపీపీ పాలడుగు జోత్స్న, వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు లంకే దేవకుమారి, పోలగంగు రాణి, పీఏసీఎస్ చైర్మన్ మునగాల శివారెడ్డి, దుర్గగుడి పాలకవర్గం సభ్యుడు చింకా శ్రీనివాసరావు, పార్టీ మండల కన్వీనర్ బొంతా సాంబ శివ రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ఆస్తమా రోగులకు చేపమందు పంపిణీ

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): ఆస్తమా రోగులకు ఆయుర్వేద వనమూలికలతో తయారుచేసిన చేపమందు శుక్రవారం కొండపల్లిలో పంపిణీ చేశారు. గతంలో హాజీ హకీమ్ మహ్మద్ యూసఫ్ ఆలీ గ్రామంలో చేప మందు పంపిణీ చేశారు. ప్రస్తుతం తమ తాతయ్య జ్ఞాపకార్థం ఆయన మనుమళ్లు మహ్మద్ మసూద్ ఆలీ జిన్నా, మహ్మద్ ఆలీలు 1996 నుంచి చేప మందు పంపిణీ చేస్తున్నారు. మృగశిర కార్తె ప్రవేశ సందర్భంగా బతికిన చేప పిల్లలకు ఆయుర్వేద వనమూలికలు పెట్టి రోగులతో మింగించారు. మందు తీసుకున్న వారికి ఆహార నియమాలు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి రోగులు తరలివచ్చారు.

18 మంది ఉపాధ్యాయులు బదిలీ

పెడన: ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలో విధులు నిర్వహిస్తున్న డ్రాయింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ శుక్రవారం డీఈవో కార్యాలయంలో నిర్వహించారు. డ్రాయింగ్ ఉపాధ్యాయులు జెడ్పీ పరిధి పది మంది, ప్రభుత్వం వారు ఇద్దరు, మ్యూజిక్ ఉపాధ్యాయులు జెడ్పీ ఒకరు, ప్రభుత్వం ఇద్దరు, క్రాఫ్ట్ ఉపాధ్యాయులు ప్రభుత్వం 2, జెడ్పీ పరిధిలో ఒకరు హాజరవ్వగా వీరంతా బదిలీ అయ్యారు. నోడల్ అధికారి తాహెరాసుల్తానా ఆధ్వర్యంలో ఏడీ అజీజ్, సూపరింటెండెంట్ పవన్, సలీం తదితరులు నిర్వహించారు.

స్విమ్మర్ సుబ్బలక్ష్మికి రెండు అంతర్జాతీయ పతకాలు

విజయవాడ స్పోర్ట్స్: అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ దక్షిణ కొరియాలో ఇటీవల నిర్వహించిన ఆసియా–పసిఫిక్ మాస్టర్ గేమ్స్–2023 పోటీల్లో విజయవాడ మాస్టర్ అథ్లెట్ ఏవీ సుబ్బలక్ష్మి సత్తా చాటింది. 70–75 వయసు మహిళల విభాగంలో దేశం నుంచి స్విమ్మింగ్, 100 మీటర్ల రన్నింగ్ పోటీలకు సుబ్బలక్ష్మి ప్రాతినిధ్యం వహించింది. స్విమ్మింగ్ 50 మీటర్ల బ్యాక్ బీస్ట్ స్ట్రోక్‌లో గోల్డ్ మెడల్, 100 మీటర్ల రన్నింగ్‌లో సిల్వర్ మెడల్‌ను ఆమె కైవసం చేసుకుంది. అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధించిన ఆమెను కృష్ణా జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కె.గంగాధరరావు, ప్రసాదరావు అభినందించారు.

కాలువలకు కొత్త రూపు

బెజవాడలో కాలువలు కొత్త రూపు సంతరించుకున్నాయి. మూడు ప్రధాన కాలువల ప్రక్షాళన పూర్తి కావడంతో పరిశుభ్రమైన నీరు సరఫరా చేసేందుకు మార్గం సుగమం అయింది. నీరు విడుదల చేయడానికి ముందుగానే పనులు పూర్తి చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జల కాలుష్య నివారణలో భాగంగా ఏలూరు, రైవస్, బందరు కాల్వల్లో చెత్తా చెదారం, ప్లాస్టిక్, గుర్రపుడెక్క, తూటికాడ, ఇతర వ్యర్థాలను పూర్తి స్థాయిలో తొలగించారు. ఆయా శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పనిచేసి కాల్వలను బాగు చేశారు.

ఏలూరు లాకుల సమీపంలో కాలువ క్లీన్ చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

శుభ్రం చేసిన తర్వాత ఏలూరు కాలువ

మిషన్ క్లీన్.. కాలువల ప్రక్షాళన పూర్తి

- మూడు కాలువలను శుభ్రం చేసిన వీఎంసీ
- 1,500 టన్నుల వ్యర్థాలు బయటకు తీసిన వైనం
- 1,300 మంది పారిశుద్ధ్య కార్మికుల వినియోగం
- కెనాల్ బండ్స్ సుందరీకరణ

సాక్షి ప్రతినిధి, విజయవాడ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ క్లీన్ కృష్ణా గోదావరి కాలువల్లో భాగంగా నగరంలో ఉన్న మూడు కాలువలను బాగు చేశారు. మే 26 నుంచి జూన్ ఏడో తేదీ వరకు విజయవాడలోని బందరు, ఏలూరు, రైవస్ కాలువలను పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేశారు. ఇంజనీరింగ్, హార్టికల్చర్, శానిటేషన్ డిపార్ట్‌మెంట్‌లు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. మూడు కాలువలకు ముగ్గురు ఏఎంఓహెచ్ స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించారు. ఒక్కో కాలువను శుభ్రపరిచేందుకు రోజుకు 200 మంది పారిశుద్ధ్య కార్మికులను కేటాయించారు. ప్రధానంగా ఏలూరు కెనాల్ శుభ్రపరిచేందుకు 600 మంది, రైవస్ కాలువకు 400 మంది, బందర్ కాలువకు 300 మంది కార్మికులను వినియోగించారు. కెనాల్ బండ్ నందు పెరిగిన చెట్లను హార్టికల్చర్ సిబ్బంది ట్రిమ్మింగ్ చేశారు. పూడిక తీత, తూటికాడ తొలగింపు కోసం ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 20కిపైగా పొక్లెయిన్‌లను ఉపయోగించారు. మలేరియా విభాగం సిబ్బంది కాలువల మధ్యలో పేరుకుపోయిన సిల్ట్‌ను పడవల ద్వారా బయటకు తెచ్చి తొలగించారు. మొత్తం మీద 1500 టన్నుల వ్యర్థాలను కాలువల్లో నుంచి బయటకు తీశారు. నగరంలో మూడు కాలువలు దాదాపు 20 కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉన్నాయి. కాలువలను శుభ్రం చేసి, బండ్స్‌ను సుందరంగా తీర్చిదిద్దారు. అవుట్ ఫాల్ డ్రెయినేజీ శుభ్రం చేశారు. ఏలూరు లాకుల దగ్గర పేరుకుపోయిన చెత్త చెదారం, మురుగుపై ప్రత్యేకంగా దృష్టి సారించి పూర్తిగా తొలగించారు.

ప్రజలకు అవగాహన..

కెనాల్ బండ్స్ సుందరీకరణతో పాటు, కాలువల పక్కన చెత్త వ్యర్థాలను వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. జల కాలుష్యాన్ని తగ్గించి ప్రజల జీవితాలకు హాని కలుగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. కాలువల్లో చెత్త, బిల్డింగ్ వ్యర్థాలు వేయకుండా చూస్తున్నారు. విజయవాడ నగరంలో మూడు కాలువలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాలువల్లో తీసిన వ్యర్థాల్లో అధిక శాతం ప్లాస్టిక్ వస్తువులే ఉన్నాయి. దీంతో కాలువల్లో ప్లాస్టిక్ వస్తువులను వేయటం వలన కలిగే ఇబ్బందులను ప్రజలకు వివరించారు. నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దే విధంగా అధికారులు ఆర్ఆర్ఆర్ కార్యక్రమం ద్వారా నగర ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

డ్రెయిన్లలో చెత్త వేయవద్దు

నగరంలో కాలుష్యం తగ్గించేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో భాగంగా జలకాలుష్యం తగ్గించడమే లక్ష్యంగా నగరంలో ఉన్న మూడు ప్రధాన కాలువలను శుభ్రం చేశాం. కెనాల్ బండ్స్‌ను సుందరీకరించాం. విజయవాడలో తడిచెత్త, పొడి చెత్త రీసైక్లింగ్ విధానాన్ని పారిస్‌లో ఇటీవల జరిగిన యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రాంలో అందరూ మెచ్చుకున్నారు. ప్యారిస్ నగరంలోని రోడ్లతో పోల్చుకుంటే విజయవాడ రోడ్లే బాగున్నాయి. శానిటేషన్ కూడా విజయవాడలో బాగుంది. ముఖ్యంగా ప్రజలు కాలువల్లో , ఇంటి పక్కన సైడ్ డ్రెయిన్లలో చెత్త వేయకుండా సహకరించాలి.

– స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కమిషనర్, వీఎంసీ

పండుగలా వలంటీర్లకు వందనం

ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ తలశిల, మైలవరం ఎమ్మెల్యే వసంత

గొల్లపూడిలో వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ లక్ష్మీశా తదితరులు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారని సీఎం టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం తెలిపారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి దత్త కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఎమ్మెల్సీ తలశిల రఘురాం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ లక్ష్మీశా, జాయింట్ కలెక్టర్ సంపత్‌కుమార్, ఎంపీపీ ప్రసన్నకుమారి, తహసీల్దార్ జాహ్నవి, డ్వామా పీడీ జె.సునీతలతో పాటు పలువురు పార్టీ నాయకులు హాజరయ్యారు. గొల్లపూడి పంచాయతీ పరిధిలోని 4 సచివాలయాలకు చెందిన 107 మంది వలంటీర్లకు, 40 మంది సచివాలయ సిబ్బందితో పాటు సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులు అందుకున్న వలంటీర్లతో పాటు పలువురిని శాలువాతో సత్కరించి నూతన వస్త్రాలను అందచేశారు. వలంటీర్ల వందనం కార్యక్రమాన్ని ఓ పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఎమ్మెల్సీ తలశిల రఘురాం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలకు వలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లని పేర్కొన్నారు. అవార్డులు అందుకున్న వలంటీర్లు ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. వలంటీర్లకు సీఎం మనస్సులో ఓ ప్రత్యేక స్థానం ఉందన్నారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థతో జగన్‌మోహన్‌రెడ్డి ఒక నూతన ఒరవడిని సృష్టించారన్నారు. గొల్లపూడి పంచాయతీ పరిధిలోనే రికార్డు స్థాయిలో 3400 మందికిపైగా ఇళ్ల పట్టాలను ఇవ్వగలిగామన్నారు. గ్రామ సచివాలయాల డైరెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ ఒకప్పుడు రైస్ కార్డు కావాలంటే నెలలు తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు వలంటీర్ల ద్వారా రెండు గంటల్లో రైస్ కార్డు ఇచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. జాయింట్ కలెక్టర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ శరవేగంగా జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధితో రాష్ట్రంలో పేదరికం గణనీయంగా తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కారంపూడి సురేష్, గొల్లపూడి వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గంగవరపు శివాజీ, వైస్ ఎంపీపీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తలశిల రఘురాం

అతి.. అనర్థదాయకం..

– ఓ ప్రైవేటు సంస్థలో పనిచేసే శేషగిరి ఇంటి వద్ద ఉన్న భార్యతో మధ్యాహ్న సమయంలో సెల్‌ఫోన్లో మాట్లాడుతుంటాడు. ఒకరోజు సాయంత్రం నాలుగు గంటలకు భార్య ఫోన్ చేసింది. దీంతో ఈ సమయంలో ఎందుకు ఫోన్ చేసిందోనని ఆయనకు టెన్షన్ ప్రారంభమైంది. ఇలా భార్య నుంచే కాదు.... సమయం కానీ సమయంలో తల్లిదండ్రులు, స్నేహితులు ఎవరు ఫోన్ చేసినా ఎందుకు చేశారో తెలుసుకునేలోపే ఆందోళన చెందుతాడు. సడన్‌గా బీపీ కూడా పెరుగుతుంది. ఇలాంటి సమస్య చాలా మందిలో ఉంటుందని వైద్యులు అంటున్నారు.

– ప్రభుత్వ ఉద్యోగం చేసే వెంకట్ రోజులో 60 నుంచి 70 కాల్స్ పైనే మాట్లాడుతుంటారు. ఒక్కో రోజు వంద వరకూ మాట్లాడుతుంటాడు. ఫోన్ మాట్లాడుతూ టెన్షన్‌కు గురవుతుంటాడు. ఇటీవల కాలంలో తలనొప్పితో పాటు, తల తిప్పినట్లు ఉండటంతో ఆస్పత్రికి వెళ్లాడు. రక్తపోటు పరీక్షిస్తే 150/90 ఉంది. అతని వయస్సు 35 సంవత్సరాలే. ఫోన్ మాట్లాడే సమయంలో వచ్చే ఒత్తిళ్లతోనే ఈ వయస్సులోనే రక్తపోటుకు గురైనట్లు వైద్యులు తేల్చారు. ఇలా వీళ్లిద్దరే కాదు నిత్యం ఎక్కువ ఫోన్‌లు మాట్లాడే వారిలో బీపీ అదుపుతప్పుతోంది.

- ఎక్కువసేపు సెల్‌ఫోన్ వినియోగించే వారిలో శారీరక, మానసిక సమస్యలు
- రక్తపోటు పెరుగుతున్న వైనం
- ఆందోళన, ఒత్తిడికి లోనవుతున్నట్లు వైద్యుల నిర్ధారణ
- రేడియేషన్ ప్రభావం ఉంటుందంటున్న నిపుణులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రతి మనిషి జీవితంలో సెల్‌ఫోన్ ఓ భాగమైపోయింది. స్మార్ట్‌ఫోన్ చేతిలో లేనిదే నిమిషం కూడా గడవని పరిస్థితులు నెలకొన్నాయి. అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీని అవసరం మేరకు వాడితే పర్వాలేదు కానీ దానితోనే గంటల కొద్దీ కాలక్షేపం చేసే వారికి ముప్పు పొంచి ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. రోజులో ఎక్కువ కాల్స్ మాట్లాడినా ప్రమాదమేనని డాక్టర్లు అంటున్నారు. కాల్స్ ఎక్కువ మాట్లాడే వారితో పాటు, ఎక్కువసేపు ఫోన్ చూసే వారిలో శారీరక, మానసిక సమస్యలు తలెత్తుతున్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు. రేడియేషన్ ప్రభావంతో కొందరు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు స్పష్టం చేస్తున్నారు.

మానసిక సమస్యలివే...

సెల్ ఎక్కువగా మాట్లాడే వారిలో, చూసే వారిలో బ్లూలైట్ కంటిమీద పడి బ్రెయిన్‌లోని మెలటోనిన్ దెబ్బతింటుంది. దీంతో స్లీప్ సైకిల్ అన్ బ్యాలెన్స్ కాకపోవడంతో నిద్రపట్టక పోవడం, మధ్యరాత్రిలో మెలకువ రావడం జరుగుతుంది. ఇలాంటి వారిలో కోపం, చిరాకు, అసహనం పెరిగిపోతుంది. విద్యార్థులైతే చదవుపై ఏకాగ్రత కోల్పోవడం, మెమరీ ప్రాబ్లమ్స్ తలెత్తుతాయి. దీంతో అకడమిక్స్ దెబ్బతింటాయి. ఉద్యోగులైతే పనిపై దృష్టిపెట్టలేక పోవడం, కిందిస్థాయి సిబ్బందితో ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం, బిహేవియర్‌లో మార్పు వస్తుంది. కోపం విపరీతంగా పెరిగిపోతుంది. ఆకలిలేక పోవడం, తినకపోవడంతో పోషకాహారం లోపించి ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది.

సంతాన సాఫల్య సమస్యలు....

రోజులో ఎక్కువ గంటలు ఫోన్ మాట్లాడే వారిపై రేడియేషన్ ప్రభావం మెదడుపై చూపే అవకాశం ఉంది. కొందరిలో బ్రెయిన్ ట్యూమర్స్ రావచ్చు. సంతాన సాఫల్య సమస్యలు సైతం తలెత్తుతాయి. కొందరిలో వీర్యకణాల ఉత్పత్తి తగ్గడం, లైంగిక సమస్యలు కూడా వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు.

బ్రెయిన్ ట్యూమర్స్ వచ్చే అవకాశం

రోజులో ఎక్కువ సమయం సెల్ మాట్లాడే వారిలో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. స్ట్రెస్, యాంగ్జయిటీ కారణంగా నిద్రలేమి సమస్య తలెత్తుతుంది. ఆ ఫలితంగా రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులు చుట్టుముడతాయి. రేడియేషన్ ప్రభావం వలన నరాల సమతుల్యత దెబ్బతిని, దీర్ఘకాలంలో బ్రెయిన్ ట్యూమర్స్ వచ్చే అవకాశం ఉన్నట్లు ఇటీవల పలువురు విశ్లేషిస్తున్నారు. రేడియేషన్‌లో ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు.

– డాక్టర్ దుర్గాప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్, జనరల్ మెడిసిన్, జీజీహెచ్

మానసిక ఒత్తిళ్లు ఎక్కువ

సెల్ ఎక్కువ సేపు చూసే వారిలో, మాట్లాడే వారిలో మానసిక ఒత్తిళ్లు పెరుగతాయి. కోపం , చిరాకు, అసహనం పెరిగిపోతుంది. ఏకాగ్రత ఉండదు. మెమరీ ప్రాబ్లమ్స్ వస్తాయి. బిహేవియర్‌లో మార్పు వస్తుంది. ఇంట్లో వారిపైనా, కార్యాలయంలో సహచర సిబ్బందిపై అరవడం, కేకలు వేయడం చేస్తుంటారు. అసలు ఆహారం తీసుకోక పోవడం, లేకుంటే ఎక్కువ ఆహారం తీసుకోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి.

– దీప్తి దామర్ల, సైకాలజిస్టు, విజయవాడ

నాణ్యమైన కిట్లతో జగనన్న విద్యా కానుక

విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్

పెనమలూరు: జగనన్న విద్యా కానుకలో నాణ్యమైన కిట్లను పేద విద్యార్థులకు ప్రభుత్వం అందించనుందని రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ సురేష్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న కిట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక పంపిణీకి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. యూనిఫాం, బెల్టు, బూట్లు, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు అందచేస్తామన్నారు. జగనన్న విద్యా కానుక కింద అందించే కిట్ల నాణ్యతా ప్రమాణాలు స్వయంగా సీఎం పరిశీలించాలని తెలిపారు. జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీలో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్య పుస్తకాల్లో పక్క పక్క పేజీలలో తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో పాఠ్యాంశాలు ఉంటాయన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. మండలంలో జగనన్న విద్యా కానుక కింద పంపిణీ చేయనున్న కిట్లను ఆయా పాఠశాలలకు చేరవేయటానికి ఏర్పాటు చేసిన వాహనానికి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరాసుల్తానా, ఏపీసీ శేఖర్ , మండల విద్యా శాఖ అధికారి కనకమహాలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.దుర్గాభవాని, జిల్లా అధికారులు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జెండా ఊపి వాహనాన్ని ప్రారంభిస్తున్న విద్యా శాఖ కమిషనర్ సురేష్‌కుమార్, అధికారులు

వేటకు వేళాయే !

గిలకలదిండి హార్బర్‌లో సిద్ధంగా ఉన్న బోట్లు

- 14 అర్ధరాత్రి నుంచి వేట నిషేధం తొలగింపు
- బోట్లు, వలలు సిద్ధం చేసుకుంటున్న మత్స్యకారులు
- 2,207 బోట్లలో సముద్రవేటకు సిద్ధం

చిలకలపూడి(మచిలీపట్నం): సముద్రంలో మత్స్యకారుల వేటకు వేళయింది. ఈ నెల 14వ తేదీ అర్ధరాత్రి నుంచి ప్రభుత్వం వేట నిషేధాన్ని తొలగించనుంది. దీంతో మత్స్యకారులు వేటకు పయనమయ్యేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సముద్ర తీర ప్రాంతంలోని మత్స్యకారులు బోట్లు, వలలు వేటకు వీలుగా తయారు చేసుకుంటున్నారు. సోనా, ఫైబర్ బోట్లు డీప్ సీ లోకి వేటకు వెళ్లనున్నాయి. ఈ బోట్లు సముద్రంలో ఆరు నుంచి తొమ్మిది రోజుల పాటు వేట చేస్తాయి. ఇందుకోసం బోటులోని అన్ని సామాన్లు సిద్ధం చేసుకోవటంతో పాటు ఇంజిన్‌ను పర్‌ఫెక్ట్‌గా ఉంచుకుంటున్నారు. అలాగే వలలను బాగు చేసుకుంటున్నారు. చిన్నబోట్లకు చెందిన యజమానులు సైతం వేటకు వెళ్లబోతున్నారు.

సముద్రంలో మత్స్య సంపదను పెంపొందించేందుకు ప్రభుత్వం ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు 61 రోజుల పాటు వేటనిషేధ కాలాన్ని విధించింది. జిల్లాలో 120 కిలోమీటర్ల మేర సముద్రతీర ప్రాంతం ఉంది. మత్స్యకారులు 2,207 బోట్ల ద్వారా సముద్రంలో వేట చేస్తూ జీవనం సాగిస్తున్నారు. 130 సోనాబోట్లు, 65 ఫైబర్‌బోట్లు డీప్ సీ లో వేటను చేస్తూ ఉంటాయి. మిగిలిన బోట్లు దగ్గరగా వేట చేసుకుని జీవనం సాగిస్తున్నాయి.

నిషేధ సమయంలో ఆర్థిక సాయం....

ప్రతిరోజు వేటకు వెళ్లే మత్స్యకారులు 61 రోజుల పాటు జీవనభృతి పోకుండా రాష్ట్ర ప్రభుత్వం సాయం అందించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్కొక్క మత్స్యకారునికి రూ. 10 వేలు చొప్పున ఆర్థిక సాయం చేశారు. గత ప్రభుత్వంలో తూతూ మంత్రంగా మత్స్యకారులకు రూ. 3 నుంచి రూ. 4 వేలు మాత్రమే సాయం ఇచ్చారు. అదీ కూడా నిషేధ కాలంలో ఇచ్చిన దాఖలాలు లేవు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులు ఆర్థికంగా నలిగిపోకూడదని నిషేధ సమయంలోనే వారికి ఆర్థిక సాయం అందిస్తోంది. ఈ ఏడాది 2023 మే 16వ తేదీన మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ. 10 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించింది. జిల్లాలో 12,470 మందికి రూ. 12.47 కోట్లు వారి వ్యక్తిగత ఖాతాల్లో నగదును జమ చేసింది.

వేటకు వలలు సిద్ధం చేస్తున్న మత్స్యకారులు

ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

మత్స్యకారుల కోసం ప్రభుత్వం 61 రోజుల పాటు వేట నిషేధించింది. ఈ కాలంలో మత్స్యసంపద పెరగటంతో పాటు సంరక్షించేందుకు ఈ సమయాన్ని కేటాయించారు. అయితే నిషేధ కాలం పూర్తయిన తరువాత మత్స్యకారులు మత్స్య సంపదను పట్టుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.

– ఎన్.శ్రీనివాసరావు, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్

ఉపయోగకరంగా ప్రభుత్వ సాయం

ప్రభుత్వం వేట నిషేధించటం మత్స్యకారులకు ఎంతో లాభం. మత్స్య ఉత్పత్తి పెరగటంతో పాటు మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అన్ని విధాలా దోహదపడుతుంది. నిషేధ కాలంలో యజమానులు బోట్లను కూడా కండీషన్‌లో పెట్టుకొని వేటకు సిద్ధమవుతున్నారు. నిషేధ సమయంలో ప్రభుత్వం అందించిన సాయం మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడింది.

– సైకం ఆంజనేయులు, ఫైబర్ డీప్‌సీ బోట్ల యజమానుల సంఘం అధ్యక్షుడు, మచిలీపట్నం

గంజాయి విక్రయిస్తున్న మహిళపై పీడీ యాక్ట్

విజయవాడ స్పోర్ట్స్: గంజాయి విక్రయిస్తూ పరోక్షంగా విజయవాడ నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన జొన్నలగడ్డ సారమ్మ అలియాస్ శారదపై పీడీ యాక్ట్ అమలు చేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె.రాణా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిందితురాలు సారమ్మపై సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో పలు కేసులు నమోదయ్యాయన్నారు. పలు మార్లు జైలు జీవితం అనుభవించినా ఆమె ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది ఏప్రిల్ 21వ తేదీన నిందితురాలు సారమ్మను ఎన్టీఆర్ జిల్లా నుంచి బహిష్కరించామన్నారు. జిల్లా నుంచి బహిష్కరించిన తర్వాత సైతం సారమ్మ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. జిల్లాలోకి ప్రవేశించి గంజాయి విక్రయాలు జరుపుతున్న నేపథ్యంలో ఆమెపై ఈ చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

వ్యక్తిపై హత్యాయత్నం

పెనమలూరు: అప్పుగా తీసుకున్న నగదు తిరిగి చెల్లించే విషయంలో తలెత్తిన వివాదం హత్యాయత్నానికి దారి తీసింది. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. యనమలకుదురు డొంకరోడ్డులో పఠాన్ జలీల్‌ఖాన్ ఉంటున్నాడు. అతను ఏసీ మెకానిక్‌గా పని చేస్తాడు. అయితే అతని సోదరుడు జమీల్‌ఖాన్ గతంలో గోసాలకు చెందిన ఖదీర్ వద్ద అప్పుగా రూ. 50,000 తీసుకున్నాడు. అయితే జమీల్‌ఖాన్ ఆ సొమ్మును తిరిగి చెల్లించలేదు. దీంతో ఖదీర్ జమీల్‌ఖాన్ అన్న అయిన జలీల్‌ఖాన్‌కు ఫోన్ చేసి మీ తమ్ముడు సొమ్ము ఇవ్వటం లేదని ఆ సొమ్ము నీవు చెల్లించాలని ఫోన్‌లో జలీల్‌ఖాన్‌ను డిమాండ్ చేశాడు. దీంతో వివాదం తలెత్తి ఇద్దరు ఫోన్‌లో దూషించుకున్నారు. కాగా గురువారం ఖదీర్, సాయి, బాషిత్, ఖాన్, నారిస్ అనే వారు యనమలకుదురుకు వెళ్లి జలీల్‌ఖాన్‌ను బలవంతంగా ఆటోలో ఎక్కించి గ్రామ శివారుకు తీసుకు వెళ్లారు. అక్కడ బీరు సీసాతో జలీల్‌ఖాన్‌పై దాడి పారిపోయారు. తీవ్రంగా గాయపడిన జలీల్‌ఖాన్‌ను గాయాలతోనే ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యుల సాయంతో విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చేరాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

యనమలకుదురులో మరో దాడి..

యనమలకుదురులో వ్యక్తిపై మరో వ్యక్తి బీరు సీసాతో దాడి చేయటంతో పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పటమట చిన్నవంతెనకు చెందిన కె.వెంకటేశ్వరరావు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తాడు. అతను గురువారం మద్యం తాగడానికి యనమలకుదురులో బార్‌షాపునకు వెళ్లాడు. అయితే అక్కడ అతనికి పరిచయమున్న నాగరాజు కనిపించాడు. తనకు బీర్లు ఇప్పించాలని వెంకటేశ్వరరావును కోరాడు. వెంకటేశ్వరరావు బీర్లు నాగరాజుకు ఇప్పించగా అవి తాగిన నాగరాజు వెంకటేశ్వరరావుతో గొడవకు దిగి దాడి చేశాడు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

కృష్ణలంక(విజయవాడతూర్పు): అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు ఉరేసుకుని మృతి చెందిన ఘటన కృష్ణలంక పోలీస స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లబ్బీపేటలోని పైడియ్య వీధిలో గేదెల రాజు(23) కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. వెల్డింగ్ పనికి వెళ్తుంటాడు. గత కొంతకాలంగా పనికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటూ గంజాయి, మద్యం తాగుతూ ఉన్నాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఒంటి గంట సమయంలో గంజాయి, మద్యం తాగి ఇంటికి వచ్చి వంట గదిలో నిద్రపోయాడు. తెల్లవారుజామున 4 గంటలకు మంచినీరు తాగేందుకు అతని తండ్రి సూర్యనారాయణ నిద్రలేచి వంట గదిలోకి వెళ్లగా ఫ్యాన్ హుక్‌కు చీరతో ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే అతనిని కిందకు దించి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని తండ్రి సూర్యానారాయణ ఇచ్చిన ఫిర్యాదుపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రకటన

నా క్లయింట్లు అయిన బంగా బాలకృష్ణ, తండ్రి : బంగా వెంకటరావు, 2) సూర్శెట్టి కుమార సత్యనారాయణ, తండ్రి : సూర్శెట్టి గురవరాజు, డోరు నెం. 5-2-14, [illegible] వీధి, [illegible], విజయవాడ వాస్తవ్యులు ది. 06-09-2016 నాడు నాగోతి కనక సింహాచలం, తండ్రి : నాగోతి అప్పలస్వామిగారు, వయస్సు : 37 సంలు, నివాసం : డోరు నెం.6-13/4-65, [illegible] విజయవాడ నుండి దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేయు నిమిత్తం టోటల్ మొత్తాగా రూ. 25,00,000/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల రూపాయలు)లకు అంగీకరించి అందుకు నిదర్శనముగా అతని వద్ద నుండి స్థిరాస్తి అస్వాధీన విక్రయ ఖరారు ఎగ్రిమెంటును వ్రాయించుకొని యున్నారు. సదరు ఎగ్రిమెంట్ లోని షరతులను అనుసరించి నా క్లయింట్ వారిని విక్రయ దస్తావేజును వ్రాసి రిజిష్టరు చేసి ఇవ్వమని కోరగా అందుకు వారు అంగీకరించి సదరు షెడ్యూలు ఆస్తి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్.ఆర్. అప్పారావుపేట, విజయవాడ బ్రాంచి నందు లోనులో ఉందని తెలిపి నా క్లయింట్లు చెల్లించిన క్రయ ప్రతిఫలం బ్యాంకు నందు చెల్లించి వారి వద్ద నుండి సక్రమమైన రిజిష్టరు విక్రయ దస్తావేజుని నా క్లయింట్ అయిన బంగా బాలకృష్ణ, తండ్రి : బంగా వెంకటరావు గారి పేరుతో రిజిష్టరు చేయించుకొందుటకు నిర్ణయించుకొను కారణంగా సదరు షెడ్యూలు ఆస్తిపై బ్యాంకు వారు కాకుండా మరి యితరులు ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల మరియు కోర్టు జప్తులు, ఇతరత్రా వగైరా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజులలోపు అట్టివారి అభ్యంతరములు లిఖిత పూర్వకముగా రుజువులతో సహా రిజిష్టరుపోస్టు విత్ ఎకనాలెడ్జిమెంట్ ద్వారా దిగువ అడ్రస్సుకు తెలియపరచవలసినదిగా ప్రకటించడమైనది.

షెడ్యూలు : కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు పరిధిలోని నున్న సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, అంబాపురం గ్రామ పంచాయితీ ఏరియాలోని అంబాపురం గ్రామ రీ సర్వే నెం. 28/1ఏ దాఖలా ప్లాట్ నెం.3 తూర్పువైపున గల చ.గ. 113-0చలు, ప్లాట్ నెం. 4లో పడమరవైపున గల చ.గ. 87. 88లు వెరశి ఏకఖండముగా ఉన్న చ.గ. 200-8లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : తూర్పు [illegible] వెంకటరావు (ప్లాట్ నెం. 4 పార్టు గారి ఆస్తి) అ. 56. 6అం-లు, దక్షిణం: దావు చిన్నవెంకటయ్యగారు ఇతరులకు విక్రయించిన ఆస్తి అ. 32.0అం-లు, పడమర: ప్లాటు నెం. 3 పార్టు దాఖలా ఆస్తి అ. 56. 6అం-లు, ఉత్తరం: అ.33 - 0లు వెడల్పుగల రోడ్డు అ. 32.0అం-లు, ఈ నాలుగు హద్దుల మధ్యగల చ.గ. 200-88లు ఏక చ.మీ. 167-96లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము, సదరు స్థలముపై నాకు గల యావత్తు హక్కులతోపాటు యాజమెంట్ హక్కులతో సహా [illegible] ఖరారు చేయడమైనది.

కె.వి.రత్నాకర్, అడ్వకేట్. డోరు నెం.. 18-10-34, [illegible],
కేదారేశ్వరపేట, విజయవాడ - 520003. ఫోన్ : 9963835391

'గోరుముద్ద సామగ్రిని తీసుకెళ్లండి'

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లాలో ఈ నెల 12వ తేదీన పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో జగనన్న గోరుముద్ద కార్యక్రమానికి సంబంధించిన సామగ్రిని శనివారం సాయంత్రం లోపు ఆయా ఏజెన్సీల నుంచి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీసుకొని వెళ్లాలని జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక తెలిపారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా ఎండీయూ, ఏజెన్సీలు, ఎఫ్‌పీ షాపు డీలర్ల నుంచి బియ్యం, రాగిపిండి, బెల్లం తదితర సరుకులను తప్పనిసరిగా బయోమెట్రిక్ వేసి తీసుకోవాలని కోరారు. అలాగే కోడిగుడ్లు, చిక్కిల సరఫరాదారులు మండలాలకు సరఫరా చేస్తారని వాటిని సైతం తీసుకొని వెంటనే ఐఎంఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని మండల విద్యాశాఖాధికారుల అప్రమత్తంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమాచారం అందించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

12న డీఈఈ సెట్

పెదన: డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(డీఈఈ సెట్) ఈ నెల 12న జరుగుతుందని కృష్ణా డీఈవో తాహెరాసుల్తానా శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. పెనుమలూరు మండలం కానూరు గ్రామం వంద అడుగుల రోడ్డులోని వైజయంతి భవనంలో పరీక్ష కేంద్రం ఉందన్నారు. 166 మంది అభ్యర్థులు ఈ పరీక్ష రాయనున్నారని తెలిపారు. ఆన్ లైన్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీవాణి ట్యూషన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified, APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

■ ఎటువంటి ఎంట్రన్స్ లేకుండా / డొనేషన్స్ లేకుండా చెన్నైలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో B.Tech అడ్మిషన్స్. పూర్తి వివరాలకు AP స్టూడెంట్స్ మరియు పేరెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ G.N.Kumar ✆ 92931 13012, 79931 44314, 81258 51281

DISTANCE EDUCATION

■ ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.A., M.Com, M.Sc., MBA, MCA అడ్మిషన్లు జరుగుచున్నవి. భవ్య అకాడమీ (Since : 2001) ఆథరైజ్డ్ స్టడీ సెంటర్ ✆ 80747 27692

ADMISSIONS

■ B.Sc. Agriculture - 4 Years Course. UGC Recog.- ICAR Syllabus. 100% Placements - Girls College. For Admissions Call : MARIS STELLA College (A), Vijayawada. Ph : 99121 78237

REAL ESTATE

FLAT FOR SALE

■ 2200 Sft గల 3 BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో గృహ ప్రవేశానికి సిద్ధంగా కలవు. ధర 85 లక్షలు. అమరావతి రోడ్, బల్లెంవారి వీధి, VJA ✆ 9701798726, 9494449644

■ 2 BHK, 550 Sft, South Facing, F5 Surya Apartment, Near Ankura, Lalitha Jewellers, Siddhartha Nagar, Vijayawada. Ph : 98850 16655

HOUSE FOR SALE

■ గన్నవరం దగ్గర, ఉంగుటూరు గ్రామంలో 240 గజాలలో ఉన్న జి + 1 బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 6 రూమ్స్, ఫస్ట్ ఫ్లోర్‌లో 4 రూమ్స్ గల హౌస్ అమ్మకం. సెల్. 70954 61162, 78428 39846

■ నున్నలో న్యూ ఇండివిడ్యువల్ హౌసెస్ 100 చ॥గ॥ మరియు 120 చ॥గ॥లలో కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. బిల్డర్. ✆ 9347447565

PLOT FOR SALE

■ ఆకునూరులో బందరు రోడ్డుకు దగ్గరగా గ. 5,500/-లకే 100, 110, 133, 200 గ. ప్లాట్లు కలవు & మీ బడ్జెట్‌లో నెప్పల్లి, కంకిపాడు, గోసాలలో కూడా కలవు. ✆ 93951 52789.

■ VJA, బెంజిసర్కిల్‌కి 6 కి.మీ. దూరంలో CRDA గేటెడ్ కమ్యూనిటీలో ప్లాట్లు, హౌసెస్, విల్లాస్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. ✆ 94404 83810, 97054 33765

■ VJA బెంజిసర్కిల్‌కి 5 కి.మీ గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 17,500/- సంప్ర: 89773 06689

■ గుంటూరు, గోరంట్ల నందు విల్లాస్‌ల దగ్గరగా క్లియర్ టైటిల్ గల 200 చ॥గ॥ దక్షిణం ఫేసింగ్ మాత్రమే కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చ॥గ॥ 13000/– Cont: 95021 68948

SALE / LEASE

■ Site for Sale గుడివాడ మునిసిపాలిటీ ఏరియా బొమ్ములూరు గ్రామ పరిధిలో 1000 చ॥గ॥ ఇంటి స్థలం లీజ్/ అమ్మకం నో బ్రోకర్స్ ✆ 9704561177

SERVICES

BUSINESS OFFER

■ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టుకొని నెలకు అధికంగా సంపాదించే అద్భుత అవకాశం Experts చేత Trading Support లభించును. 9603188091

WANTED

■ Wanted teachers 1) All subjects for 1st to 5th 2) Hindi, Maths, Biology for 6th to 10th. S. S. P. P. School, Kankipadu. ✆ 9966699623.

■ విజయవాడ, అయోధ్యనగర్‌లోని చేయూత మానసిక దివ్యాంగుల శిక్షణా సంస్థలో చేయుటకు ఆసక్తిగల టీచర్లు, ఆయాలు, స్పీచ్ థెరపిస్టులు కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత. ✆ 8440421781.

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ & ఇన్సూరెన్స్ మార్కెటింగ్ ఆఫీసుకు టీడీ టెలికాలర్స్, ఏజెంట్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ + కమీషన్. ✆ 9992 979718, 99929 79728

■ మా సెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు వాలెట్ డ్రైవర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, సెక్యూరిటీ గార్డులు, ఆయాలు, వార్డు బాయ్స్, హౌస్ కీపర్స్ కావలెను. ✆ 89194 17824, 81788 18122

■ విజయవాడ జవహర్ ఆటోనగర్‌లోని ప్రముఖ ఆటో మొబైల్ షాపులో పని చేయుటకు హెల్పర్స్ కావలెను. Male & Female. సంప్ర ✆ 97012 00500

■ SBI Life nandu, Life Mitra, part/full time reqd., Qln: 10th to Degree. PG, Income 50K to 1 Lakh PM. Age: 30 to 65. Teachers, Housewives Call: 96183 66239

■ విజయవాడ, తాడిగడపలో ఉన్న ప్రముఖ Footwear shop నందు Footwearలో అనుభవము కలిగిన Manager, Sales Men & Tally తెలిసిన Accountant కావలెను. ✆ 95427 05500

■ తాడిగడప దగ్గర ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ: 12 గం., జీ: 14,800/-, ESI, PF సౌకర్యం కలదు. సంప్ర॥ ✆ 96408 42023

■ గన్నవరం దగ్గర అపార్ట్‌మెంట్స్ & అగిరిపల్లి దగ్గర ఫామ్ ల్యాండ్స్, ఓపెన్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. శాలరీ + కమీషన్. సంప్ర॥ ✆ 84669 53361

■ Lady Chemistry Teacher / Lecturer needed for a School / College in Vijayawada. Qualifiaction: M.Sc Chem. Salary: Rs. 30,000/- Cont: 85230 58441

■ Wanted Teachers to teach in an English Medium School at Mudinepalli, Eluru District. Contact : ✆ 99494 11547, 95020 06580

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000 + ఇన్సెంటివ్స్. [illegible] ✆ 83413 71684

■ R.K. ఇంజనీరింగ్ కాలేజీ బాయ్స్ హాస్టల్లో పని చేయుటకు వార్డెన్లు, సూపర్‌వైజర్స్, స్కావెంజర్స్ (బాత్ రూమ్స్ క్లీన్ చేయుటకు) మరియు కాలేజీ క్యాంటీన్‌కి వంటమాస్టర్స్, సప్లయర్స్ (బాయ్స్), ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. సంప్ర: కేతనకొండ గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ. 97014 73399

■ గుడివాడ పట్టణ మరియు పరిసర / ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. డ్యూటీ 12 గంటలు, ఫ్రీ మీల్స్ ఐన్ డ్యూటీ PF, ESI కలదు. ✆ 63022 52056, 72869 09727

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520

■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ 35K (P.M) సంపాదించుకునే అవకాశం. 040-41892545

■ ఇప్పుడు మీ బైక్ ఆదాయం తెస్తుంది. Rs.1500/- / Day, Benefits : P/F జాబ్, సౌకర్యవంతమైన పని వేళలు, డైలీ / వీక్లీ ఇన్సెంటివ్స్, ఇన్సూరెన్స్ 5 లక్షల వరకు. ఫోన్: 040-48937671,94413 26013

■ Pvt- బ్యాంక్, సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో జాబ్ చేయుటకు యువతీ, యువకులు వెంటనే కావలెను. Q: 10th - డిగ్రీ. పూర్తి వివరాలకు సంప్ర॥ ✆ 99660 90948

■ నెల్లూరులోని ప్రముఖ ఆఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రెస్‌లో 2 కలర్ & పర్ఫెక్షన్ ఆఫ్‌సెట్ ప్రింటింగ్ మిషన్ ఆపరేటర్స్ & హెల్పర్స్ & బైండర్స్ కావలెను. రూమ్ + ఫుడ్ ఇవ్వబడును. సంప్రదించండి : 89194 01754

■ కావలెను:- Vicks & Tide Company నందు పని చేయుటకు విజయవాడలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ టెలికాలర్స్ (Female) మర్చండైజర్స్ కావలెను. విస్సన్నపేటలో బ్రాంచ్ మేనేజర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్ మరియు డెలివరి బాయ్స్ కావలెను. ✆ 82973 12348, 88861 23476

■ గ్లోబల్ సర్వీస్డ్ కంపెనీ నందు గొప్ప అవకాశం. ఇంటివద్ద చేస్తూ నెలకు 20 వేలు పైన సంపాదన, నిరుద్యోగులు, గృహిణులు 18+ అందరూ అర్హులే. ఫోన్ : 76709 90339

■ VJA, [illegible]లోని మా ఆఫీసు నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్-2, మార్కెటింగ్ మేనేజర్-1, టెలికాలర్-1, ఆఫీస్ బాయ్-1, లేడి కంప్యూటర్ ఆపరేటర్-1 కావలెను. ✆ 96763 63179

■ ప్రముఖ ట్రాన్స్‌ఫార్మర్స్ కంపెనీకి VJAలో సూపర్‌వైజర్స్, టాలీలో అనుభవంగల అభ్యర్థులు కావలెను. Qul: B.Tech / Diploma in Electricals & Any Deg. ✆ 91333 55679

■ Wanted Teachers for Primary, 6th to 10th all Subject Teachers, Comp Faculty, Sri Krishnaveni High School, Ajithsingh nagar, VJA. 9000555906

■ శ్రీ సాయి అంజని చిట్‌ఫండ్స్, గాంధీనగర్, విజయవాడ బ్రాంచ్ నందు పని చేయుటకు రికవరీ స్టాఫ్ (Male) & అకౌంట్స్ స్టాఫ్ (Female) కావలెను. సంప్ర: 76600 08326, 63034 19997

■ ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థనందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. 10th, ఇంటర్ పాస్ అయిన అభ్యర్థులు సంప్ర: ✆ 98666 55870 email: sai31010@yahoo.co.in

■ రీజనల్ మేనేజర్స్, సీనియర్ మేనేజర్స్, మార్కెటింగ్‌కు కావలెను. ప్రముఖ కంపెనీకి మీ ఏరియాలలో మార్కెటింగ్ చేసుకోవచ్చు. M/F కావలెను. జీతం+ఇన్సెంటివ్స్. ✆ 70138 48778

■ Wanted Lady Teachers and Front Office Assistant in E.M School in Ongole. Fluency is must Contact immediately. ✆ 98489 19945

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:16K-18K. విజయవాడ. Ph: 9640528899, 9640648899.

■ శ్రీపాండురంగ మెగా ఐస్‌క్రీమ్ పార్లర్(జ్యూస్ షాపు) లో ప.గో. జిల్లా, పాలకొల్లు టౌన్‌లో పనికి హెల్పర్స్ యువకులు కావలెనువయస్సు 30సం॥లోపు జీతం, వసతి+ భోజనం+టిఫిన్+టీ ఫ్రీ. 9848821978.

■ Urgent Requirement for Collection Executives. HDFC Collection Department in Vijayawada Location. Good Salary+ Incentives. ✆ 8790068665, 7993713567.

[illegible]

సాక్షి క్లాసిఫైడ్స్
సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

విజయవాడ వెస్ట్
భవానీపురం
విజయవాడ టౌన్
7995092112

విజయవాడ సెంట్రల్
గాంధీనగర్, ఎస్.ఎన్. పురం,
[illegible], సూర్యారావుపేట
9010131135

విజయవాడ ఈస్ట్
[illegible]
9505507329

ఉయ్యూరు, కంకిపాడు
9010577706
గన్నవరం
9010210362

ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా
రూ. 600/
ప్రతి అదనపు లైను రూ. 150/
+ 5% GST
ఉచితం

నిడమానూరులో భారీ చోరీ

700 గ్రాముల బంగారం,
రూ. 5 లక్షల నగదు మాయం

రామవరప్పాడు(గన్నవరం): విజయవాడ రూరల్ మండలం నిడమానూరు రామాలయం సమీపంలోని ఓ గృహంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన భారీ దొంగతనం కలకలం రేపింది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని రామాలయం వెనుక ఐనంపూడి సాంబశివరావు తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. సాంబశివరావు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సాంబశివరావు కుమారుడు ఐనంపూడి సుమంత్ హైదరాబాద్‌లో ఓ కంపెనీ నిర్వహిస్తున్నాడు. సుమంత్ ఇటీవల గ్రామంలో నూతనంగా గృహాన్ని నిర్మించుకున్నారు. ఆ గృహ ప్రవేశం శుక్రవారం జరిగింది. సాంబశివరావు కుటుంబ సభ్యులు మొత్తం ఉదయం నుంచి అక్కడే ఉన్నారు. కార్యక్రమం అనంతరం సాయంత్రం 3గంటలకు ఇంటికి చేరుకున్నారు. ఇంటి ప్రధాన తలుపులు తెరిచి ఉండటం, బెడ్‌రూమ్‌లోని బీరువా పగులగొట్టి ఉండటం చూసి భయాందోళనలకు గురయ్యారు. బీరువాలో ఉండాల్సిన సుమారు 700 గ్రాముల బంగారపు వస్తువులు, రూ. 5లక్షల నగదు చోరీకి గురయినట్లు గుర్తించారు. వెంటనే పటమట పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఏసీపీ భాస్కరరావు, సీఐ కాశీవిశ్వనాథ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం రంగంలోని దిగి.. ప్రధాన ద్వారం, బెడ్‌రూమ్, కబోర్డ్‌లను పరిశీలించి వేలిముద్రలు సేకరించారు.

బెడ్‌రూమ్‌లో చిందరవందరగా ఉన్న వస్తువులు

సీసీ ఫుటేజ్ పరిశీలన..

పట్టపగలు దొంగతనం జరగడంతో పోలీసులు దొంగలను గుర్తించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. సంఘటన జరిగిన ఇంటి చుట్టు పక్కల పరిసరాల్లో సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించారు. సుమారు 25 సంవత్సరాల కలిగిన ఇద్దరు వ్యక్తులు మధ్యాహ్నం 1.18గంటలకు వచ్చి 2.20గంటలకు బయటకు వెళ్లినట్లు గుర్తించారు. సీసీ కెమెరా ఫుటేజ్‌లో గుర్తించిన దొంగలు ఇక్కడి వారా లేక పక్క రాష్ట్రాలకు చెందిన వారా అన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గేదెను ఢీకొన్న బైక్.. వ్యక్తి మృతి

తిరువూరు: మండలంలోని చింతలపాడు వద్ద గురువారం రాత్రి గేదెను ఢీకొని ద్విచక్రవాహన చోదకుడు మృతిచెందాడు. సెక్టార్–1 ఎస్‌ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా మహబూబాబాద్‌కు చెందిన ఆళ్లకుంట వెంకట మల్లు(40) భార్య, కుమారుడితో కలిసి తిరువూరు నుంచి ద్విచక్రవాహనంపై గంపలగూడెం మండలం చింతలనర్వ వెళ్తుండగా చింతలపాడు గుర్రపు వాగు వద్ద గేదెను ఢీకొట్టారు. వెంకట మల్లు అదుపు తప్పి రోడ్డుపై పడిపోగా తలకు దెబ్బ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. తిరువూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకటమల్లు మృతదేహానికి తిరువూరు ఏరియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు.

వ్యాన్ ఢీకొని..

ఉయ్యూరు: జాతీయ రహదారిపై వ్యాన్ ఢీకొని కార్మికుడు మృతి చెందిన సంఘటన ఉయ్యూరులో శుక్రవారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం.. పమిడిముక్కల మండలం మంటాడ ఫైర్‌స్టేషన్ రోడ్డులో నివాసం ఉంటున్న కఠారి సుబ్రహ్మణ్యం (55) గ్యాస్ పొయ్యిలు రిపేరు చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. ఉయ్యూరు పట్టణంలో శుక్రవారం టీటీడీ కల్యాణ మండపంలో వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వచ్చాడు. ఇంటికి తిరిగి వెళ్తుండగా కేసీపీ కల్యాణ మండపం వద్ద రోడ్డు దాటుతుండగా విజయవాడ నుంచి మచిలీపట్నం వైపు వెళ్తున్న ఐస్‌క్రీం వ్యాన్ ఢీకొంది. ఘటనలో సుబ్రహ్మణ్యం తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని ఉయ్యూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనపై ఉయ్యూరు టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ ఎన్.వీరప్రసాద్ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కృష్ణలంక(విజయవాడతూర్పు): కృష్ణానదిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. కృష్ణలంక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతమ్మ వారి పాదాలు సమీపంలో కృష్ణానదిలో నీటిలో మృతదేహం తేలియాడుతున్నట్లు శుక్రవారం ఉదయం 11 గంటలకు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని నదిలో నుంచి వెలుపలికి తీసి మగ వ్యక్తి మృతదేహంగా గుర్తించారు. ఇతర ఆధారాలు ఏమీ లభించలేదు. మృతుని వయస్సు సుమారు 40 ఏళ్లు ఉంటాయని, బ్లూ రంగు టీషర్టు, బ్లాక్ రంగు షార్టు ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహం కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతుందని తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని కోరారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బాలికపై లైంగిక దాడి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): ఓ మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగుచూసింది. స్థానిక ముత్యాల చెరువు ప్రాంతానికి చెందిన మైనర్ బాలిక(17)కు అనారోగ్యం తలెత్తడంతో కుటుంబ సభ్యులు విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. బాలికకు వైద్య పరీక్షలు జరిపిన వైద్యులు ఆరోగ్య పరిస్థితి కుటుంబ సభ్యులకు వివరించారు. బాలిక తమ ఇంటి సమీపంలో ఓ యువకుడు సుమారు 4 నెలల క్రితం తనపై లైంగిక దాడికి పాల్పడినట్లు వివరించింది. ప్రభుత్వ వైద్యశాల వైద్యుల లిఖితపూర్వక సూచనలతో ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడి వివరాలు చెప్పేందుకు పోలీసులు నిరాకరించారు.

వారి వివరాలు ఇవ్వండి

చిలకలపూడి(మచిలీపట్నం): గ్రామ, వార్డు సచివాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న దివ్యాంగ, బుద్ధిమాంద్యం ఉన్న పిల్లలు ఉన్న ఉద్యోగులు వారి వివరాలను శనివారం సాయంత్రంలోపు తెలియపరచాలని కృష్ణా కలెక్టర్ పి. రాజాబాబు శుక్రవారం తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం అనుమతించిన నేపథ్యంలో వారి వివరాలను ధ్రువీకరణ పత్రాలు కౌంటర్ సైన్ చేసి గ్రామ, వార్డు సచివాలయ జిల్లా కన్వీనర్ కార్యాలయంలో తెలియజేయాలన్నారు.

విద్యార్థిని బలవన్మరణం

ఉయ్యూరు: తల్లిదండ్రులు మందలించటంతో మనస్తాపానికి గురైన పదో తరగతి విద్యార్థిని బలవన్మరణం చెందింది. ఈ విషాద సంఘటన మండలంలోని చిన ఓగిరాల గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన కథనం మేరకు.. గ్రామానికి చెందిన గుంజా భవాని (16) పదో తరగతి 460 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. ప్రస్తుతం సెలవులు కావటంతో ఇంటి వద్దే ఉంటున్న భవానీని తల్లిదండ్రులు బాధ్యతగా ఉండమని మందలించారు. అనంతరం కూలి పనులకు వెళ్లిపోయారు. దీంతో మనస్తాపానికి గురైన భవాని ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కూలి పనికి వెళ్లిన తల్లిదండ్రులకు అనుమానం వచ్చి కొడుకుకి ఫోన్ చేసి భవాని ఏం చేస్తుందో చూడమని అడిగారు. చెల్లి ఉన్న గదికి వెళ్లి చూసేసరికి ఆమె ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. దీంతో కొడుకు తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. పెద్దగా కేకలు వేయటంతో ఇరుగుపొరుగు వచ్చి కొన ఊపిరితో ఉన్న భవానీని కిందికి దించి ఉయ్యూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్య సేవలు అందే క్రమంలోనే భవాని మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఉయ్యూరు రూరల్ పోలీసులు ఆస్పత్రికి వెళ్లి వివరాలు సేకరించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ అవినాష్ తెలిపారు.

మృతురాలు గుంజా భవాని

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

- ఎన్టీఆర్ జిల్లా ఏడీసీపీ వెంకటరత్నం
- లయోల కాలేజీలో రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలు ప్రారంభం

విజయవాడ స్పోర్ట్స్: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అడిషనల్ డెప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏడీసీపీ) పి.వెంకటరత్నం అన్నారు. విజయవాడలోని ఆంధ్రా లయోల కాలేజీలో 5వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలబాలికల బాక్సింగ్ పోటీలను ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తంతో కలిసి ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీసీపీ వెంకటరత్నం మాట్లాడుతూ విజయవాడలో రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం మాట్లాడుతూ 20 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఈ పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లు బాగున్నాయన్నారు. ఎన్టీఆర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి వై.వి.ఎస్.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మూడు రోజుల పాటు అత్యంత పారదర్శకంగా ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీలు నిర్వహించేందుకు సహకరించిన ఆంధ్రా లయోల కాలేజీ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఎస్.కె.కిషోర్, రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి వి.ఏ.లక్ష్మణ్‌దేవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి వి.వి.రమణ, ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ సీఈవో శశికాంత్, లయోల కాలేజీ పీడీ జె.వి.నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఏడీసీపీ పి.వెంకటరత్నం, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పురుషోత్తంను నిర్వాహకులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

ఏడీసీపీ పి.వెంకటరత్నంను సన్మానించి జ్ఞాపిక అందజేస్తున్న బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు

విజయవాడ 'మార్షల్స్' సత్తా

విజయవాడ స్పోర్ట్స్: మొదటి జాతీయ కుస్‌బొకాటార్ (మార్షల్ ఆర్ట్స్) పోటీల్లో విజయవాడ క్రీడాకారులు సత్తా చాటారు. జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ పోలో స్టేడియంలో ఈ నెల 5, 6 తేదీల్లో వివిధ కేటగిరీల్లో జరిగిన ఈ పోటీలకు రాష్ట్రం నుంచి పలువురు క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించారు. ఎన్టీఆర్ జిల్లా నుంచి పాల్గొన్న పసుపులేటి గౌరిశంకర్ ఫోయం విభాగంలో గోల్డ్ మెడల్ సాధించగా, పి.సాయిగోపి 80 కేజీల విభాగంలో సిల్వర్, పి.విక్టర్ ఆదిత్య 75 కేజీల విభాగంలో బ్రాంజ్, బి.దినేష్ 55 కేజీల విభాగంలో బ్రాంజ్, పి.సుబ్బయ్య 85 కేజీల విభాగంలో బ్రాంజ్, బి.కాశీనాథ్‌రెడ్డి 75 కేజీల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఎస్.ఎ.అజీజ్ శుక్రవారం అభినందించారు.

మార్షల్స్‌ను అభినందిస్తున్న ఎన్టీఆర్ డీఎస్‌ఏ చీఫ్ కోచ్ అజీజ్

అంకితభావంతో పనిచేయండి

డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుహాసిని

లబ్బీపేట(విజయవాడతూర్పు): వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అంకితభావంతో పనిచేసి, ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో మెరుగైన సేవలు అందించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ శిబిరాలను ఆకస్మిక తనిఖీ చేశారు. వీరులపాడు పీహెచ్‌సీ పరిధిలోని కొణతాలపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్‌లో సిబ్బంది మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, కౌమారదశ పిల్లలకు అందిరికీ సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రగతి సాధించాలని సూచించారు. రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆ కార్యక్రమం ఆవశ్యకతపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ఎంఎల్‌హెచ్‌పీ అందిస్తున్న సేవలను పరిశీలించి మందులు అందుబాటు, ల్యాబ్ పరీక్షలు వంటి అంశాలను సమీక్షించారు. కార్యక్రమంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నోడల్ ఆఫీసర్ డాక్టర్ మోతీబాబు, వీరులపాడు వైద్యాధికారి కె నందిని పాల్గొన్నారు.

వీరులపాడులో కాలువను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ సుహాసిని

ప్రాంతీయ ఆయుర్వేద సంస్థకు అక్రెడిటేషన్

పాయకాపురం(విజయవాడ రూరల్): ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధన సంస్థ(ఆర్ఏఆర్ఐ) విజయవాడకు రాష్ట్రంలోనే తొలిసారిగా ఎన్ఏబీహెచ్(నేషనల్ అక్రెడిటేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్) గుర్తింపు లభించింది. ప్రపంచ అక్రెడిటేషన్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజీవ్ నగర్‌లోని ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధన సంస్థలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పరిశోధన సంస్థ ఇన్‌చార్జి డాక్టర్ బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిశోధన సంస్థలోని ఆస్పత్రిలో రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. రేషన్‌కార్డు గల వారికి ఉచితంగా వైద్య సేవలందిస్తున్నామన్నారు. ఈ సంస్థకు ఎన్ఏబీహెచ్ గుర్తింపు లభించిందని సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ డాక్టర్ సి.మురళీకృష్ణ ఎన్ఏబీహెచ్ కోఆర్డినేటర్ డాక్టర్ మిధున మోహన్ తెలియజేశారు.



అక్రెడిటేషన్ చూపుతున్న వైద్యులు

రాష్ట్రాన్ని క్రీడల్లో అగ్రభాగాన నిలపాలి

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): క్రీడల్లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రభాగాన నిలపాలని ఏలూరు ఎంపీ, రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటుపల్లి డాన్‌బాస్కో పాఠశాలలో శుక్రవారం నెలరోజులుగా జరిగిన ఫుట్‌బాల్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఎంపీ శ్రీధర్ పాల్గొన్నారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు శేషు, ఉపాధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్